జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శుక్రవారం, మే 15, 2026 పేజీలు :6







## నూతన కలెక్టరేట్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



2 లో

### కేంద్రం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు
# అవగాహన కల్పించాలి

**నారాయణపేట జిల్లా అధికారులకు ఎంపీ డీకే అరుణ దిశా నిర్దేశం.**



**నారాయణపేట ప్రతినిధి మే 14 ప్రజా జ్యోతి**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, అర్హులందరికీ ఆయా పథకాలను లబ్ధి చేకూర్చాలని పాలమూరు ఎంపీ, దిశ కమిటీ చైర్ పర్సన్ డీ కే అరుణ అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి,సమన్వయ మరియు పర్య వేక్షణ కమిటీ (దిశ) మూడవ సమావేశం పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీ.కే. అరుణ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక, మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివారెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా నిధులతో,కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల గురించి సమావేశంలో సమీక్షించారు. మొత్తం 45 ప్రభుత్వ శాఖల పరిధిలో కేంద్ర ,రాష్ట్ర నిధులతో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఎంపీ డీకే అరుణ అధికారులతో సుధీర్ఘంగా చర్చించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అమలు అవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా క్షేత్ర స్థాయిలో సక్రమంగా, పారదర్శకంగా అమలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో లోటు పాట్లు ఉంటే - మిగతా 2లో..

### రైతులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ
# అండగా ఉంటుంది

- -జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి
- -రైతుల సమస్యల పరిష్కారానికి అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- -జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

7 లో



### వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి
# ప్రత్యేక చర్యలు

## మహబూబ్‌నగర్ కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్, మే 14 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :** జిల్లాలో వయోవృద్ధుల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా వయోవృద్ధుల సంక్షేమ కమిటీ సమావేశానికి

- మిగతా 7లో..



# కేంద్రం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

సరి చేసుకుని పూర్తి స్థాయిలో అమలు జరిగి ప్రజలకు ఉపయోగపడేలా సమావేశంలో సమీక్షించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని,జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని అధికారులకు ఆమె సూచించారు. కేంద్రం ప్రభుత్వ నిధులు,రాష్ట్ర వాటా నిధులతో అమలు చేస్తున్న కేంద్ర పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా సంబంధిత శాఖల అధికారులు బాధ్యత వహించాలని అన్నారు. జిల్లా అభివృద్ధి సమన్వయ,పర్యవేక్షణ కమిటీ సమావేశం మూడు నెలల కొక సారి నిర్వహించి కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులతో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు సమీక్షించి విజయవంతంగా అమలు చేసి ప్రజలకు లబ్ది చేకూరేలా సమావేశంలో చర్చించి సంబంధిత శాఖల ద్వారా పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. పథకాలు,కార్యక్రమాల అమలులో లోపాలు ఉంటే సవరించుకొని ఎవరికి చేరాలో వారికి లబ్ధి జరిగినప్పుడు లక్ష్యం నెరవేరుతుందన్నారు.

సమావేశం లో గత సమావేశంలో చర్చించిన అంశాలపై ఆయా శాఖలు తీసుకున్న చర్యా నివేదిక పై చర్చించారు. సమావేశంలో జిల్లా పంచాయతీ,

,వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, విద్యుత్ శాఖ, గృహ నిర్మాణ,పంచాయతీ రాజ్,విద్యా శాఖ, డీ డబ్ల్యు ఓ, ఎస్సీ అభివృద్ధి, ఆర్ డబ్లు ఎస్, పౌర సరఫరాల శాఖ, నాబార్డు,

మైనింగ్ శాఖ, పశు సంవర్ధక, మత్స్యశాఖ, భూగర్భ జల వనరుల శాఖ, జిల్లా మార్కెటింగ్, చీఫ్ ప్లానింగ్, ఉద్యాన శాఖ, ఇరిగేషన్, కార్మిక శాఖ, నేషనల్ హైవే,ఆర్‌డబి, తంతి తపాల( పోస్టల్), జిల్లా పరిషత్, ఎల్ డి ఎం, డీ ఎఫ్.ఓ, డీ వై ఎస్.వో, ప్రజా ఆరోగ్య శాఖ, మున్సిపాలిటీ లు, మిషన్ భగీరథ, చేనేత జౌళి శాఖ ద్వారా చేపట్టిన కార్యక్రమాలపై సుదీర్ఘంగా సమీక్షించారు.

తొలుత జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి జిల్లాలో 272 గ్రామ పంచాయతీలకు గాను 201 గ్రామాల్లో సొంత పంచాయతీ కార్యాలయ భవనాలున్నాయని, మిగతా 71 పంచాయతీలకు సొంత భవనాలు లేవని తెలిపారు. స్పందించిన ఎంపీ అరుణ ఇప్పటికీ సొంత పంచాయతీ కార్యాలయ భవనాలు లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో చాలా మంది సర్పంచులు చేసిన పనులకు నేటికి బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయ చంద్రమోహన్ మాట్లాడుతూ.. ఆయుష్ మాన్ భారత్ కింద జిల్లాలో ఇప్పటివరకు 2533 మంది వివిధ శాస్త్రచికిత్సలు చేసుకుని 5 నుంచి 10 లక్షల లోపు లబ్ధి పొందారని చెప్పారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో వైద్యులు ఉన్నారా లేదా అని ఎంపీ ఆరా తీశారు. వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలను జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ పీఎం కిసాన్ యోజన పథకం లబ్ధినీ, ఎరువుల సబ్సిడీ ద్వారా ఇప్పటివరకు కేంద్రం 207 కోట్ల ను చెల్లిందని చెప్పారు. సాయిల్ హెల్త్ కార్డ్ లు శాంపిల్స్ తీసి రైతులకు కార్డులు పంపిణీచేస్తున్నట్లు వివరించారు. ఎంపీ.డి. కె అరుణ స్పందిస్తూవ్యవసాయ యాంత్రీకరణ పథకం లో వచ్చిన దరఖాస్తులు నుండి లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా పెద్ద రైతుల కు కాకుండా చిన్న సన్న కారు రైతులకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద 134 దరఖాస్తులు వచ్చినట్టు విద్యుత్ శాఖ ఎస్.ఈ. నవీన్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో కేంద్రం వాటా గురించి తెలిపిన ఎంపీ అరుణ ఇండ్ల మంజూరి నీ పార్టీలకు అతీతంగా చేయాలని హౌసింగ్ పీడీ శంకర్ నాయక్ ను ఆదేశించారు. జిల్లాలో 19 పీఎం శ్రీ స్కూళ్లు ఉన్నాయని, కేంద్రం నుంచి మంజూరైన నిధులను విద్యా శాఖ 90 శాతం వినియోగించుకున్నట్లు విద్యా శాఖ అధికారి గోవింద రాజులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఏ శాఖకు నిధులు మంజూరైనా.. ఎలాంటి అభివృధి కార్యక్రమాల శంకుస్థాపన/ ప్రారంభోత్సవాలు ఉన్నా ఖచ్చితంగా తన సమయం తీసుకుని చేయాలని ఎంపీ అరుణ ఆదేశించారు. ధన్వాడ లో డిగ్రీ కళాశాల భూమిపూజ ఎవరిని అడిగి చేశారని ఎంపీ సంబంధిత అధికారులను ప్రశ్నించారు. అసలు డిగ్రీ కళాశాల నిర్మించాల్సిన స్థలం ఆక్రమణ కు గురైందని, తక్కువ స్థలంలో కళాశాల కట్టాలని చూస్తున్నారనే ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఒకరిద్దరి సంతోషం కోసం కాలేజీ కట్టడం తప్పు అని ఆమె హితవు పలికారు. మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల శాఖలో మొత్తం మూడు నారాయణపేట, మక్తల్, మద్దూరు ప్రాజెక్టుల పరిధిలో 704 అంగన్ వాడీ కేంద్రాలున్నాయని, వాటిలో 132 కేంద్రాలకు సొంత భవనాలున్నాయని, 273 వివిధ ప్రభుత్వ భవనాలలో కొనసాగుతుండగా, మిగతా 299 అంగన్ వాడీ కేంద్రాలు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని ఐ సీ డి ఎస్ సూపర్ వైజర్ తెలిపారు. జిల్లాలో ఎన్ని అంగన్ వాడీ టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎంపీ ప్రశ్నించగా 33 అంగన్ వాడీ టీచర్ పోస్టులు, 203 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని సూపర్ వైజర్ తెలిపారు. ఇక మిషన్ భగీరథ పథకం ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాలకు తాగునీటి సరఫరా జరుగుతుందా లేదా? వేసవిలో ఎక్కడైనా సమస్య ఏర్పడితే వెంటనే పరిష్కరించాలని ఎంపీ మిషన్ భగీరథ ఈ.ఈ నీ ఆదేశించారు. ఉజ్వల పథకం కింద కొత్తగా ఎవరైనా గ్యాస్ సిలిండర్ కోసం దరఖాస్తు చేసుకున్నారా అని సివిల్ సప్లై అధికారి బాల్ రాజ్ ను ప్రశ్నించిన ఎంపీ 300 గ్యాస్ సబ్సిడీ అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అయితే కేంద్రం ప్రభుత్వం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నా... రేషన్ దుకాణాల్లో మాత్రం కేవలం సీఎం రేవంత్ రెడ్డి ఫోటో మాత్రమే పెడుతున్నారు!.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పోటో ఎందుకు పెట్టడం లేదని సివిల్ సప్లై అధికారినీ ఎంపీ అరుణ నిలదీశారు. రేషన్ బియ్యం లో కేంద్రం వాటా లేదా అని ప్రశ్నించారు. ఇకపై రేషన్ దుకాణాల్లో సీఎం ఫోటో తో పాటు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోటో ఉండాల్సిందేనని ఎంపీ తేల్చి చెప్పారు. జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు నిరుద్యోగ యువత చిన్న చిన్న పరిశ్రమల ఏర్పాటు కు అవకాశం కల్పించాలన్నారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు అవశ్యకత ను వివరించారు. పశు సంవర్ధక శాఖ లో ఎన్ ఏ ఐ పి, గాలికుంటూ వ్యాధి టీకాల 8వ విడత కొనసాగుతోందని ఆ శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ – నామ్ మార్కెట్ వల్ల మార్కెట్ యార్డులో వ్యాపారుల మధ్య పోటీ పెరిగి ధరలు బాగా వస్తున్నాయని డీ ఎం వో బాలామణి చెప్పారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ తోటల సాగు గురించి అధికారి సాయిబాబా తెలుపుతూ.. ఈ సారి 2 వేల ఎకరాల సాగు లక్ష్యాన్ని చేరుకుంటాం అన్నారు. జిల్లా లో 10 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తే జిల్లాలోనే మిల్లు ఏర్పాటుకు అవకాశం వస్తుందన్నారు. కోటకొండ – కోయిల కొండ మధ్యలో రోడ్డు పనులు ఎందుకు నిలిచిపోయాయని, జిల్లాలో ఎన్.హెచ్. విస్తరణ కు ఏమైనా ప్రతిపాదన లు ఉన్నాయా అని ఎంపీ అధికారులను ప్రశ్నించారు. బ్యాంకర్లు రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వాలని, మిగతా టార్గెట్ లను పూర్తి చేయాలని ఎల్.డి ఎం కు ఆమె సూచించారు. వన మహోత్సవశీలో నాటిన మొక్కలు పెరిగాయా ? మొక్కలను ఎక్కడ నాటారని ఎంపీ ప్రశ్నించగా అటవీ శాఖ ఆధ్వర్యంలో నాటడం జరిగిందని అధికారి జవాబు ఇచ్చారు. ఉట్కూర్, మక్తల్ ప్రాంతాల్లో పంట పొలాల్లో జింకల సంచారం అధికంగా ఉందని సమస్య కు వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని ఆమె సూచించారు. జిల్లాలో చేనేత సహకార సంఘాల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారని ఎంపీ ప్రశ్నించగా.. ఓటరు జాబితా తయారు చేస్తున్నామని సహకార సంఘాల ఎన్నికలు త్వరలోనే నిర్వహించే ఏర్పాట్లు జరుగుతున్నాయని చేనేత జౌళి శాఖ అధికారి బాబు తెలిపారు. జిల్లా కేంద్ర మున్సిపాలిటీ లో 27.66 కోట్లతో చేపట్టిన వాటర్ ట్యాంకుల నిర్మాణం ఎంతవరకు వచ్చిందని ఎంపీ అరుణ ప్రజా ఆరోగ్య శాఖ అధికారి నీ ప్రశ్నించారు. జిల్లా కేంద్రం లోని ఎర్రగుట్ట, టీవీ టవర్ వద్ద 10 లక్షల లీటర్ల సామర్థ్యం గల రెండు పెద్ద వాటర్ ట్యాంకుల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయని, అలాగే 5 లక్షల లీటర్ల ట్యాంకు నిర్మాణం ప్రారంభం అవుతోందని అధికారి వివరించారు. చివరగాజిల్లా కలెక్టర్ సీహెచ్. ప్రియాంక మాట్లాడుతూ...దిశ సమావేశంలో శాఖల వారీగా చర్చించిన అంశాలపై సంబంధిత శాఖల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని,ఆయా శాఖలు అమలు చేస్తున్న కార్యక్రమాలు లక్ష్యం మేరకు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా శాఖలు చేపట్టే పనులు ప్రారంభించినప్పుడు ప్రోటోకాల్ తప్పక పాటించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో దిశ కమిటీ సభ్యులు , అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎస్. ఈ లు, డీ. ఈ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## అమర్నాథ్ యాత్రికులకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు

–ఆరోగ్య ధృవీకరణ పత్రాలు అందజేత


–సూపరింటెండెంట్ డాక్టర్ టి.ఉషారాణి



**నాగర్ కర్నూల్ : మే 14 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా నుండి అమర్నాథ్ యాత్రకు వెళుతున్న భక్తులకు ఆరోగ్య పరీక్షలతో పాటు కావలసిన ధృవీకరణ పత్రాలు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో గురువారం ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్.ఉషారాణి గురువారం అందజేశారు.అనంతరం అమర్నాథ్ వెళ్తున్న యాత్రికులను స్వయంగా పరీక్షించి చేసి వారికి పలు ఆరోగ్య సూచనలు చేసి అమర్నాథ్, కేదార్నాథ్,చార్ ధాం వెళ్తున్న భక్తులకు ఆరోగ్య ధృవీకరణ పత్రాలను ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనరల్ ఫిజీషియన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మోనాదేవి,డాక్టర్ నికిత,సహాయ సంచాలకులు సీజే వసంత్ కుమార్,ఆర్.ఏం.ఓడా.ప్రశాంత్,నర్సింగ్ సూపరింటెండెంట్ మంజుల,పద్మ,హెల్ప్ డెస్కుఇంచార్జ్ టి.యాదగిరి,నర్సింగ్ అధికారులు పాల్గొన్నారు.

## నిరంజన్ కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్న ఆనంద్ కుమార్ గౌడ్



**మహబూబ్ నగర్, మే 14 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :**

కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్దకొత్తపల్లిలో నిర్వహించిన ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అనుచరుడు నిరంజన్ కుమార్తె వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి నాగర్ కర్నూలు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఓబెదుల్లా కొత్వాల్, మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, వంగ రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొని వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతులు ఆయురారోగ్యాలతో, ఆనందంగా, సుఖసంతోషాలతో నూరేళ్లు జీవించాలని ఆకాంక్షిస్తూ పలువురు ఆశీస్సులు అందజేశారు.

## నూతన కలెక్టరేట్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి మే 14 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద రూ.55 కోట్ల నిధులతో కొనసాగుతున్న నూతన కలెక్టరేట్ భవన సముదాయ నిర్మాణ పనులను గురువారం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక పరిశీలించారు. ఇప్పటి దాకా జరిగిన నిర్మాణ పనుల గురించి ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీలింగ్, ఎలక్ట్రికల్ పనులను పరిశీలించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆమె సూచించారు. భవన సముదాయ నిర్మాణ పనులతో పాటు బయట రోడ్లు, ఇతర పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. జూన్ వరకు పనులు పూర్తయ్యేలా చూడాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ.ఈ. వెంకటరమణ, డీ.ఈ. రాములు, ఏ ఈ లు పాల్గొన్నారు.

# మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా విద్యా వారోత్సవాలు

**మల్దకల్ మే 14(ప్రజా జ్యోతి):**
మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా గురువారం ప్రిన్సిపల్ శ్రీలత రెడ్డి అధ్యక్షతన పేరెంట్స్--టీచర్స్ మీటింగ్‌తో పాటు హెల్త్ అవేర్‌నెస్ డే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హృదయరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్య బలోపేతానికి చేపట్టిన కార్యక్రమాలను సమాజానికి తెలియజేయడం,సమాజ భాగస్వామ్యాన్ని పెంపొందించడం కోసం విద్యా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు డిజిటల్ బోర్డులు,ఫర్నిచర్,మైనర్ రిపేర్ల కోసం గ్రాంట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే కళాశాల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచేందుకు స్వీపర్,స్కావెంజర్‌లకు గౌరవ వేతనాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం నాణ్యమైన అధ్యాపకులను నియమించడంతో పాటు,భవిష్యత్తులో ఐఐటీ,జేఈఈ,నీట్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థుల మానసిక అభివృద్ధి కోసం స్టూడెంట్ కౌన్సిలర్ల ద్వారా హెల్ప్ ప్రోగ్రాములు నిర్వహించడంతో ఉత్తీర్ణత శాతం కూడా పెరిగిందని చెప్పారు.ప్రభుత్వ కళాశాలలో ఉన్న మంచి వసతులు,నాణ్యమైన అధ్యాపకులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని,అడ్మిషన్లు పెరగాల్సిన అవసరం ఉందని సూచించారు.ప్రిన్సిపల్ శ్రీలత రెడ్డి మాట్లాడుతూ,విద్యార్థులు,తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని



తెలిపారు.కళాశాల ప్రత్యేకతలను గ్రామాల్లో ప్రచారం చేసి అడ్మిషన్లు పెంచడం ద్వారా కళాశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.స్థానిక సర్పంచ్ చిట్టెమ్మ మాట్లాడుతూ,గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉండటం వల్ల అమ్మాయిలు చదువు మధ్యలో మానేయకుండా విద్యను కొనసాగిస్తున్నారని తెలిపారు.కళాశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా డాక్టర్ నవీన్ విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణ,యౌవన దశలో వచ్చే మార్పులపై అవగాహన కల్పించారు.మంచి పౌష్టికాహారం తీసుకుంటూ,ఏకాగ్రతతో విద్యాభ్యాసం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నేతువానిపల్లి సర్పంచ్ పద్మా వెంకటేష్ నాయక్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సువర్ణ,అధ్యాపకులు రామాంజనేయులు గౌడ్,భాగ్యలక్ష్మి,రాఘవేంద్ర,రంగస్వామి, ఇఫ్తికార్,నీలవేణి తదితరులు,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పోక్సో కేసు నమోదు చేసి భగీరథ్‌ని వెంటనే అరెస్టు చేయాలి

## సిపిఎం మండల కార్యదర్శి వర్ధశీ సైదులు.

**అచ్చంపేట మే 14 (ప్రజా జ్యోతి)**
మైనర్ బాలికపై హత్యాచారం చేస్తే తల్లిదండ్రులు స్వయానా పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేసిన బండి భగీరథుని అరెస్టు చేయకుండా నిర్లక్ష్యం చేయడం తగదని వెంటనే అరెస్టు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్ధశీ సైదులు డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు ఫోక్ షోకేస్ కింద అరెస్టు చేయకుండా, నిర్లక్ష్యం చేయడం తగదని వెంటనే అరెస్టు చేయాలని మండల కేంద్రంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వర్ధశీ సైదులు మాట్లాడుతూ. ..కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడి ఉండడం వల్లనే సామాన్యుడు పెట్టినటువంటి కేసు నీరు గారిచే ప్రయత్నం చేయడం తగదని వెంటనే వారిని అరెస్టు చేయాలని కోరారు. బండి సంజయ్ కుమారుడు ఉండడం వల్లనే వారిని అరెస్టు చేయడం లేదని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అండదండలతో కుమారుడు చేసిన తప్పును తప్పుదోవ పట్టించే ప్రయత్నం




చేయడం సరైనది కాదని వారిని వెంటనే అరెస్టు చేసి బాలిక కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇన్ని అఘాయిత్యాలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం, పేదల పక్షాన పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు బి రాములు శివకుమార్ ఎస్ వెంకటయ్య పర్వతాలు మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నిర్మల అడ్డకూలి సంఘం కార్యదర్శి వెంకటయ్య సిపిఎం నాయకులు రాజు మల్లేష్ గోపాల్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# బడికి పిలుద్దాం భవిష్యత్తు తీర్చిదిద్దుదాం

## మేగా పీటీఎం కార్యక్రమంలోజిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం గోవిందరాజ్

**నారాయణపేట ప్రతినిధి మే 14 ప్రజా జ్యోతి**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తేదీ 14 -5 -2026 గురువారంవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో ఘనంగా మెగా పీటీఎం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు మాట్లాడుతూ పాఠశాల ఉత్తీర్త 99శాతం వచ్చినందుకు గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తెచ్చినందుకు విద్య యొక్క ప్రాముఖ్యత ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులో ఉన్న అన్ని సౌకర్యాలు మరియు విద్యాభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను గురించి తల్లిదండ్రులకు వివరించారు. ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాలలో బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలని పాఠశాలలో పదో తరగతి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన టాపర్లకు శాలువలతో విద్యార్థులు సన్మానించడం జరిగింది ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాల కంటే అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని వాటిని విద్యార్థులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, రాగి జావా, ఉచిత పుస్తకాలు, ఉచిత రాత పుస్తకాలు,సంవత్సరానికి రెండు దుస్తులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు గ్రామ సర్పంచ్ సంగీత మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ పదో తరగతిలో విద్యార్థులు 99 శాతం ఉత్తీర్ణులైనందుకు పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తెచ్చినందుకు విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ విద్యార్థులకు శాలువాలతోసన్మానం చేయడం జరిగింది ప్రతి తల్లిదండ్రులు ప్రతి విద్యార్థిని పాఠశాలల్లో చేర్పించాలని పాఠశాలకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి నేను ముందంజలో ఉంటానని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు మరియు బడిబాట ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఎంఓ రాజేంద్రకుమార్ మధ్యాహ్నం భోజన ఇన్చార్జ్ అధికారి యాదయ్య శెట్టి ఉపసర్పంచ్ లక్ష్మణ్ యువ నాయకులు రవీందర్ రెడ్డి మరియు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మణెమ్మ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందము మధుసూదన్, భాను ప్రకాష్, లక్ష్మణ్, నరసింహ, నర్సింలు, ప్రతాప్, మంగళ శశిరేఖ, నిర్మల, శ్రీదేవి, శిరీష మరియు సాయికిరణ్ విద్యార్థులు మరియు తల్లిదండ్రులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు




# గర్భిణులు,బాలింతలు,చిన్నారులకు పౌష్టికాహార పంపిణీ



**గద్వాల మే 14(ప్రజా జ్యోతి):**
గద్వాల జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధి నల్లకుంట శివాలయం సమీపంలో ఉన్న 20,21వార్డుల అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం గర్భిణులు,బాలింతలు,చిన్నారులకు పౌష్టికాహార పదార్థాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో 21వ వార్డు కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ పాల్గొని పాలు,గుడ్లు, బాలామృతం,పప్పులు,బియ్యం తదితర పోషకాహార పదార్థాలను అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ మాట్లాడుతూ,గర్భిణులు, బాలింతలు,చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతినెలా సక్రమంగా అందించడంతో పాటు వారు వాటిని నియమితంగా తీసుకుంటున్నారా అనే విషయాన్ని అంగన్‌వాడీ సిబ్బంది పర్యవేక్షించాలని సూచించారు.ముఖ్యంగా గర్భిణులు పోషకాహారం సక్రమంగా తీసుకునేలా అంగన్‌వాడీ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.అలాగే చిన్నారులను ప్రతిరోజూ అంగన్‌వాడీ కేంద్రాలకు తీసుకువచ్చి క్రమశిక్షణతో విద్యాబోధన అందించేలా చూడాలని టీచర్లు, ఆయాలకు సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శోభ,ఆయా,వార్డు ప్రజలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గండీడ్ మండల అధ్యక్షుడిగా అనంత లక్ష్మారెడ్డి నియామకం

**గండిడ్ 14 మే(ప్రజా జ్యోతి)**
కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు అనంత లక్ష్మారెడ్డి అన్నారు. టీపీసీసీ ఆదేశాల మేరకు గురువారం జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా అనంత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి, నాయకులు మరియు కార్యకర్తలను కలుపుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను



నిరుపేద ప్రజలకు చేరవేయడానికి కృషి చేస్తానన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.తనను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించినందుకు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మరియు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జడ్చర్లలో 24 గంటల పాటు నీటి సరఫరా నిలిపివేత

**జడ్చర్ల/మహబూబ్‌నగర్, మే 14 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :**
జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో 15-05-2026 ఉదయం 8 గంటల నుంచి 16-05-2026 ఉదయం 8 గంటల వరకు 24 గంటల పాటు నీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు మిషన్ భగీరథ అధికారులు తెలిపారు. జడ్చర్ల ఎన్ హెచ్ - 44 ఫ్లైఓవర్ సమీపంలోని జడ్చర్ల--కావేరమ్మపేట సర్వీస్ రోడ్డులో ఉన్న మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ మార్పిడి పనులు చేపట్టాల్సి ఉన్నందున ఈ షట్‌డౌన్ అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ముందస్తు ప్రణాళికలో భాగంగా పైప్‌లైన్ మరమ్మతులు, నిర్వహణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.మల్లెబోయినపల్లి నీటి శుద్ధి కర్మాగారం నుంచి నీటి సరఫరా పొందుతున్న జడ్చర్ల మున్సిపాలిటీ ప్రాంతాలు ఈ అంతరాయంతో ప్రభావితమవుతాయని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు ముందస్తుగా తాగునీటిని నిల్వ చేసుకుని సహకరించాలని కోరారు. ఈ మేరకు మిషన్ భగీరథ గ్రిడ్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కోడుగల్ పాఠశాలలో ఘనంగా 'జయశంకర్ బడి బాట' కార్యక్రమం

**జడ్చర్ల, మే 14 ( ప్రజా జ్యోతి )**

ప్రభుత్వ ఆదేశాల మేరకు కోడుగల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 'ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి, అనంతరం గ్రామంలో భారీ అవగాహన ర్యాలీ చేపట్టారు. తల్లిదండ్రుల సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించడమే ఈ బడి బాట ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అందుబాటులో ఉన్న వసతులను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్రామ సర్పంచ్ సాయి రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి బిడ్డ బడికి వెళ్లేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని, కోడుగల్ పాఠశాల అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరఫున పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.సమావేశం అనంతరం ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, విద్యార్థులతో కలిసి




గ్రామంలోని పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. "సర్కారు బడికి పంపుదాం -- చక్కని చదువు చదివిద్దాం", "పిల్లలందరినీ బడిలో చేర్పిద్దాం" వంటి నినాదాలతో గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షాహినా పర్వీన్, తాహెర్, అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్ శెట్టి, అశోక్, సీఆర్పీ వాచ్యనాయక్, గ్రామ వార్డు సభ్యుడు నరసింహులు, గ్రామ పెద్దలు మన్నాన్, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బండమీదిపల్లిలో నూతన పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**జడ్చర్ల, మే 14 ( ప్రజా జ్యోతి ) :**

జడ్చర్ల మండలంలోని బండమీదిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన పాఠశాల భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే విద్యార్థులతో ముచ్చటించి, విద్యాభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే గ్రామీణ విద్యాభివృద్ధికి బలమైన పునాది అని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం, ఆధునిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందేలా ఆధునిక సదుపాయాలతో కొత్త భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా పట్టణ స్థాయి




విద్యను అందుకునేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# ప్రజా ప్రభుత్వంలో విద్య, వైద్య రంగాలకు పెద్ద పీట






## -ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ : మే 14 (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విధ్యా వైధ్య రంగాలకు పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళరాజేష్ రెడ్డి అన్నారు.గురువారం తిమ్మాజిపేట మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో నూతనంగా నిర్మించినఅదనపు తరగతి గదులను,సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ సంవత్సరం 10వ,తరగతి ఫలితాల్లో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో రెండో స్థానం సాధించడం ఆనందంగా ఉందని గ్రామీణ ప్రాంతాల బాలికలు ప్రతిభ కనబరుస్తూ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం ఎంతో గర్వకారణమని రాష్ట్ర ప్రభుత్వం విద్యా,వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు, ఆధునిక ల్యాబ్‌లు,నాణ్యమైన విద్యకు ప్రభుత్వం కృషి చేస్తుందని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యార్థులకు ట్రైలు, షూస్ పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు కూడా ప్రైవేట్ పాఠశాలల స్థాయిలో సౌకర్యాలు పొందాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని అన్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి నూతన తరగతి గదులు మరియు సైన్స్ ల్యాబ్‌ను పరిశీలించి సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.కార్యక్రమంలో డి.ఈ.ఓ రమేష్ కుమార్,ఎం.ఈ.ఓ సత్యనారాయణ,ప్రిన్సిపాల్ సుజుత,మండల్ ప్రెసిడెంట్ వివేక్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామ్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్య,బహదూర్ శ్రీనివాస్,లక్ష్మి నారాయణ,మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

## సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున



**కల్వకుర్తి, మే 14 (ప్రజా జ్యోతి) :**

ప్రజలు ప్రశాంత వాతావరణంలో, మతసామరస్యంతో పండుగలు జరుపుకోవాలని కల్వకుర్తి సీఐ నాగార్జున అన్నారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బక్రీద్ పండుగ నేపథ్యంలో ఇరు మతాల పెద్దలతో శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ సమన్వయం పాటించి ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని అన్నారు. ఒకరి మతాన్ని ఇంకొకరు గౌరవించుకోవాలని కోరారు. చట్టాన్ని గౌరవిస్తూ, ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ, పోలీసులకు సహకరిస్తూ, పండుగలు జరుపుకోవాలని సూచించారు.ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షాన్ వాజ్ ఖాన్, కౌన్సిలర్ రామకృష్ణ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మసూద్, బిజెపి నాయకులు బోడ నరసింహ్మా, కరోనా ఖాదర్, వివిధ పార్టీల నాయకులు, కల్వకుర్తి ఎస్ఐ లు కురుమూర్తి, రాజశేఖర్ ఉరుకొండ ఎస్సైకృష్ణా దేవా తదితరులు పాల్గొన్నారు.

# వీహెచ్‌కు శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్



**మహబూబ్‌నగర్, మే 14 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంక్షేమం, అభివృద్ధి సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన పీసీసీ మాజీ అధ్యక్షుడు వి. హనుమం తరావును డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ హనుమంతరావు నియామకం కాంగ్రెస్ పార్టీకే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని బీసీ సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు.అదేవిధంగా తెలంగాణ షీప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన సరితకు, రజక ఫెడరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అజయ్‌కు కూడా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన చైర్మన్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమం, అణగారిన వర్గాల అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల బలోపేతానికి విశేషంగా కృషి చేయాలని ఆకాంక్షించారు.

# తెలంగాణ గొర్రెలు,మేకల కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా సరిత తిరుపతయ్య బాధ్యతల స్వీకారం

**వడ్డేపల్లి మే 14(ప్రజా జ్యోతి):**

హైదరాబాద్‌లోని మాసబ్‌ట్యాంక్‌లో గురువారం తెలంగాణ రాష్ట్ర గొర్రెలు,మేకల అభివృద్ధి కార్పొరేషన్ (టీజీఎస్‌జీడీసీఎఫ్‌ఎల్) చైర్‌పర్సన్‌గా జోగులాంబ గద్వాల జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా వడ్డేపల్లి మాజీ జడ్పీటీసీ కాశపోగు రాజు, పలువురు నాయకులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చాగాపురం మతీన్ భాషా,జిల్లేడుదిన్నె ప్రకాష్,గురువు రవి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య





## -పిల్లల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి
## -డీఈఓ రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్ : మే 14 (ప్రజా జ్యోతి)**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా గురువారం విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా గురువారం బిజినపల్లి మండల కేంద్రంలోని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు.కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం అత్యంత అవసరమని,విద్య పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా,విద్యార్థుల్లో నైతిక విలువలు,క్రమశిక్షణ, సామాజిక బాధ్యత పెంపొందించే సాధనమని,

ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్య,స్మార్ట్ క్లాస్‌రూములు,ఆంగ్ల మాధ్యమ బోధన,మధ్యాహ్న భోజన పథకం,ఉచిత పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాల వంటి పథకాల ద్వారా విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పిస్తుందని అన్నారు.ఈ అవకాశాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని సూచించారు.విద్యార్థుల హాజరు శాతం పెరగడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని, పిల్లల చదువుపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని పిల్లలలో మొబైల్ ఫోన్ వినియోగాన్ని తగ్గించి, చదువుపై దృష్టి కేంద్రీకరించేలా తల్లిదండ్రులు మార్గనిర్దేశనం చేయాలని ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల ప్రతిభను గుర్తించి ఉన్నత లక్ష్యాల వైపు ప్రోత్సహించాలని పాఠశాలల్లో పరిశుభ్రత, హరిత వాతావరణం,క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యతనివ్వాలని విద్యార్థులు

విద్య,క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు.అనంతరం మండల కేంద్రంలో ప్రధాన వీధుల్లో జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల వసతులు విద్యా ప్రమాణాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా

వయోజన విద్య అధికారి శ్రీనివాస్ రెడ్డి,మండల విద్యాధికారిని ప్రధానోపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డికి ఘన సన్మానం



**జడ్చర్ల, మే 14 ( ప్రజా జ్యోతి ) :**

జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డికి పద్మావతి కాలనీ వాసులు ఘన సన్మానం నిర్వహించారు. గత ఐదేళ్లలో ఆయన అందించిన విశేష సేవలకు గుర్తింపుగా ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు మాట్లాడుతూ వార్డు అభివృద్ధిలో ప్రశాంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించే గుణం ఆయనను ఆదర్శ నాయకుడిగా నిలబెట్టిందని పేర్కొన్నారు.

అనంతరం ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాసేవ అనేది తనకు పవిత్ర యజ్ఞమని తెలిపారు. పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశానని, వార్డు ప్రజలను తన కుటుంబ సభ్యులుగా భావిస్తానని భావోద్వేగంతో చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం





## -ఎమ్మెల్యే డాక్టర్.కూచకుళ్ళ రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ : మే 14 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకోసం ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి గురువారంఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,మెడికల్ కాలేజీ హాస్పిటల్ నిర్మాణంతో జిల్లాలో వైద్య రంగం మరింత అభివృద్ధి చెందుతుందని జిల్లా పేద ప్రజలు హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించబడుతున్న ఈ హాస్పిటల్ ద్వారా ప్రజలకు నాణ్యమైన చికిత్సతో పాటు వైద్య విద్యార్థులకు మెరుగైన శిక్షణ అందుతుందని,రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్య రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రతి జిల్లాకు వైద్య సదుపాయాలను బలోపేతం చేస్తోందని తెలిపారు.కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మెన్ తీగల సునేంద్ర,వైస్ఛైర్మెన్ బాధం



రమేష్,అనంత'అలివేలమ్మ,నిజామొద్దీన్,ఆసిఫాబేగం,ఖాదర్,మాధవి,రాజు,శంకర్ ఇస్టాక్ అహ్మద్, ఖాన ఖాన్,ప్రజాప్రతినిధులు,అధికారులు,వైద్య సిబ్బంది,పార్టీ నాయకులు,కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

**కల్వకుర్తి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్...**

**మినీ స్టేడియంలో వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం ప్రారంభం...**

**కల్వకుర్తి, మే 14 (ప్రజా జ్యోతి):**

వేసవి శిక్షణ శిబిరాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్ సూచించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన వేసవి ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని కల్వకుర్తి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో నిర్వహించే క్రికెట్ శిక్షణ శిబిరాలు క్రీడాకారులకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన వేసవి క్రికెట్ శిక్షణ శిబిరాన్ని గ్రామీణ,పట్టణ క్రీడాకారులు వినియోగించుకొని రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి క్రికెట్ అసోసియేషన్ సభ్యులు సింగం విజయ్ గౌడ్,సుధాకర్, వీరెడ్డి మాధవరెడ్డి,నవీన్, జహీర్,మహేష్ రెడ్డి,షఫీ, రాజు,సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.



# ఊర్కొండ గ్రామాల్లో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, కలెక్టర్ హేమంత్ పాటిల్ పర్యటన

**జడ్చర్ల, మే 14 ( ప్రజా జ్యోతి ) :**

ఊర్కొండ మండలంలోని రాచాలపల్లి, రేవల్లి, గుడిగానిపల్లి గ్రామాల్లో గురువారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్తో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, విద్యుత్ సరఫరా, మిషన్ భగీరథ తాగునీటి సదుపాయాలు,



అంతర్గత రహదారులు, పారిశుధ్య పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధిపై.. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు
- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

**నాగర్ కర్నూల్ మే 14( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
గ్రామీణ అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, అభివృద్ధి పథంలో నడిపించమే ప్రభుత్వ ఏకైక లక్ష్యం అని కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు. గురువారంజడ్చర్ల నియోజకవర్గ పరిధిలోని నాగర్‌కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలం రాచాలపల్లి, రేవల్లి, గుడి గాని పల్లి గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, తోకలిసి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,ఉదయం ఏడు గంటలకే గ్రామాలకు చేరుకున్న ఉన్నత అధికారులతో కలిసి, గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను క్షుణ్ణంగా పరిశీలించి, పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.గ్రామాల్లో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన, పనులు వేగంగా పూర్తి చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ సామగ్రి సరఫరా, సాంకేతిక సహాయం విషయంలో అధికారులు ఒకరిపై మరొకరు నెపం వేసుకోకుండా సమన్వయంతో పని చేయాలని తెలిపారు.అనంతరం గ్రామాల్లో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను పరిశీలించిన, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని పనులను శాశ్వత పరిష్కారంగా చేపట్టాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా, డ్రైనేజ్ వ్యవస్థ సమర్ధవంతంగా పనిచేసేలా నాణ్యమైన నిర్మాణం చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం జిల్లా కలెక్టర్ చేశారు.మిషన్ భగీరథ తాగునీటి సరఫరా వ్యవస్థను కూడా పరిశీలించి, ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కాగా నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా పైప్‌లైన్ వ్యవస్థను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. గ్రామాల్లో సీసీ రోడ్ల పనులను మంజూరుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాల మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గ్రామాల్లో



మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రజాధనం వృథా కాకుండా అధికారులు వ్యవహరించాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల సమగ్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా గ్రామాల్లోకే వెళ్లి తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు.

ప్రభుత్వ పథకాల ద్వారా పేదలకు ఇళ్లు, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్య సౌకర్యాలు అందించడం ద్వారా గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని, అధికారులు ప్రజలతో సమన్వయంతో పనిచేసి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు.గ్రామ పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలు పలు సమస్యలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై స్పందించిన అధికారులు సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం, పీడీ హౌసింగ్ సంగప్ప, డీపీవో శ్రీరాములు, కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, ఉరుకొండ తహసీల్దార్ యూసుఫ్ అలీ, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన--ప్రగతి కార్యక్రమాలతో కళకళలాడిన ఎన్టీఆర్ మహిళా కళాశాల

**మహబూబ్‌నగర్, మే 14 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :**
మహబూబ్‌నగర్‌లోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అటానమస్ కళాశాలలో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక నాలుగో రోజు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా మెగా పేరెంట్--టీచర్ మీటింగ్, వైద్య శిబిరం, కంటి పరీక్షలు, పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు.మెగా పేరెంట్--టీచర్ మీటింగ్‌ను రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ చైర్మన్ ఒబెదుల్ల కొత్వాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ కళాశాల మహబూబ్‌నగర్‌కు తలమానికమని, ఈ కళాశాలలో చదివిన అనేక మంది విద్యార్థులు నేడు ఉన్నత స్థానాల్లో కొనసాగుతూ కళాశాల ప్రతిష్టను మరింత పెంచుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కాలానుగుణంగా కొత్త కోర్సులు, ఆధునిక నైపుణ్యాలు నేర్చుకుని భవిష్యత్తుకు సిద్ధం కావాలని సూచించారు. కళాశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పీజీ మరియు ఇతర విభాగాల్లో ఉన్నత ర్యాంకులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. మెగా పేరెంట్--టీచర్ మీటింగ్‌కు వంద మందికి పైగా తల్లిదండ్రులు హాజరై కళాశాల విద్యా ప్రమాణాలు, విద్యార్థుల భవిష్యత్తు అవకాశాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ జహన్ మాట్లాడుతూ కళాశాలలో మౌలిక వసతులు, తరగతి గదులు మరింత మెరుగుపరిస్తే అడ్మిషన్ల సంఖ్య గణ1నీయంగా పెరుగుతుందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో నూతనంగా ప్రవేశపెట్టిన ఏఈడీపీ కోర్సుల్లో చేరుతున్న విద్యార్థులకు జాబ్ ప్లేస్‌మెంట్ అవకాశాలు మెరుగ్గా ఉండటంతో డిగ్రీ పూర్తయ్యే సరికి ఉపాధి అవకాశాలు సులభంగా లభించే పరిస్థితి ఉందని వివరించారు.అదేవిధంగా నిర్వహించిన మెడికల్ క్యాంప్‌లో జనరల్ ఫిజీషియన్ సేవలతో పాటు కంటి పరీక్షలు నిర్వహించగా సుమారు 200 మందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ వైద్యులు పలు సూచనలు చేశారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కళాశాలలో చదివి ప్రస్తుతం వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో కొనసాగుతున్న పూర్వ విద్యార్థులు హాజరై తమ అనుభవాలను పంచుకున్నారు. కళాశాల తమ జీవిత విజయాలకు బలమైన పునాది వేసిందని పేర్కొంటూ ప్రస్తుత విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాలు అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ అనురాధ, ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కన్వీనర్ డాక్టర్ ఎం. ప్రవీణ్ కుమార్, కోఆర్డినేటర్లు మధుసూదన్ శర్మ, అనిత, సుధాకర్ రెడ్డి, శ్రీదేవి, కిషోర్ కుమార్, మద్దిలేటి, డాక్టర్ ఉషా లక్ష్మి, హరిబాబు, మార్కేండయ, పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు, అధ్యాపకులు వాసంతి, రవళి మంజుల, సునీత, పూర్వ విద్యార్థులు, డాక్టర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రాముడు నాయక్ సేవలు అభినందనీయం

-విద్యాశాఖ కమీషన్ సభ్యులు చారకొండ వేంకటేష్

**నాగర్ కర్నూల్ : మే 14 (ప్రజా జ్యోతి)**
జొన్నలబొగుడ ప్రధానోపాధ్యాయులు రాత్లవత్ రాముడు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి మరియు విద్యార్థుల శాతం పెంపుకు,నాణ్యమైన విద్యను అందించడంలో విశిష్ట సేవలు అందిస్తున్నందునసందర్భంగా గురువారం తెలంగాణ విద్యాశాఖ కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేష్ ఘనంగా సన్మానించారు.అనంతరం చరగొండ వెంకటేష్‌మాట్లాడుతూ రాముడు నాయక్ నాయకత్వంలో పాఠశాలలో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరిగిందని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలనే లక్ష్యంతో పాఠశాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని,ముఖ్యంగా విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం,పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం,విద్యార్థుల్లో క్రమశిక్షణ, విద్యపై ఆసక్తి పెంపొందించే కార్యక్రమాలను చేపట్టి ప్రశంసలు అందుకున్నారని,ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో నమ్మకం పెంచి, ప్రైవేట్ పాఠశాలలకు విద్యార్థులు వెళ్లకుండా అడ్డుకట్ట వేయడంలో రాముడు నాయక్ కృషి విశేషమని,ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి దిశగా తీసుకెళ్లడంలో రాముడు నాయక్ సేవలు ఆదర్శప్రాయమన్నారు.విద్యార్థుల భవిష్యత్తుకు అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులను ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్పీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.రోహిత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారులు అవకాశాలను అందిపుచ్చుకొని జాతీయ స్థాయికి ఎదగాలి

కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్

కల్వకుర్తిలో బిఎస్ క్రికెట్ అకాడమీ ప్రారంభం

**కల్వకుర్తి, మే 14 (ప్రజా జ్యోతి):**
క్రీడాకారులు అవకాశాలను అందిపుచ్చుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలకు ఎదగాలని కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లు సూచించారు.కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని మిలీనియం ప్రైవేట్ పాఠశాల ఆవరణలో సీనియర్



క్రీడాకారుడు మబ్బు భానుప్రకాష్,సైదులు,ఏర్పాటు చేసిన బీఎస్ క్రికెట్ అకాడమీను గురువారం పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లతో పాటు హైదరాబాద్ సిటీ క్రికెట్ క్లబ్ ప్రధాన శిక్షకుడు అహ్మద్, హైదరాబాద్ జట్టు రంజీ క్రీడాకారుడు మొహమ్మద్ అలీ,అండర్ 19 క్రీడాకారుడు మొహమ్మద్ నుమాన్,లు ముఖ్యఅతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో సీనియర్ క్రీడాకారులు మబ్బు భానుప్రకాష్,సైదులు,క్రికెట్ అకాడమీ నెలకొల్పడం క్రీడాకారులకు శుభ పరిణామమని అన్నారు. గ్రామీణ,పట్టణ క్రికెట్ క్రీడాకారులు బిఎస్ క్రికెట్ అకాడమీను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర,జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు మబ్బు రామరాజు, నాజియా మక్బూల్,అస్మిత చంద్రకాంత్ రెడ్డి,మిలీనియం పాఠశాల కరస్పాండెంట్ గోకమల్ల కరుణాకర్,ప్రిన్సిపల్ దీపిక,సీనియర్ క్రీడాకారులు ఇంతియాజ్ ఖాన్,జహీర్, సాయి,లతో పాటు బిఎస్ క్రికెట్ అకాడమీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

## రాచాలపల్లి గ్రామంలో రైతులతో కలెక్టర్, ఎమ్మెల్యే ముఖాముఖి

కల్వకుర్తి, మే 14 (ప్రజా జ్యోతి):

రైతులకు ఎల్లప్పుడూ ప్రభుత్వం అండగా ఉంటుందని తేమ శాతం పరిశీలించి ధాన్యం తీసుకురావాలి,రైతుల సమస్యల పరిష్కారానికి అధికారులు అప్రమత్తంగా ఉండాలి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, పేర్కొన్నారు. గురువారం ఉరుకొండ మండలం రాచాలపల్లి గ్రామ పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గ్రామంలో వరి ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతు వద్దకు వెళ్లి పంట దిగుబడి, ధాన్యం నాణ్యత, కొనుగోలు కేంద్రాలకు తరలింపు ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లే ముందు తప్పనిసరిగా తేమ శాతం సరిచూసుకోవాలని రైతులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత తేమ శాతం ఉన్న ధాన్యాన్నే వెంటనే కొనుగోలు చేస్తారని తెలిపారు. అలాగే ధాన్యంలో, రాళ్లు, మట్టి లేకుండా శుభ్రంగా ఉంచితే కొనుగోలు ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని వివరించారు.ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు జరుగుతుందని, ధాన్యం సేకరణ పూర్తైన తర్వాత 48 గంటల్లోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని కలెక్టర్ తెలిపారు. రైతులు మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే ధాన్యం తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా



ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వెంటనే పరిష్కరించేలా అధికారులు పనిచేయాలని ఆదేశించారు.

అనంతరం గుడి గాని పల్లి గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న ప్రాథమిక పాఠశాల భవనాన్ని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రమాదకరంగా మారిన భవనాన్ని తొలగించి, నూతన పాఠశాల భవన అనుమతులు ఇవ్వాలని కోరగా, అందుకు అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం, పీడీ హౌసింగ్ సంగప్ప, డీపీవో శ్రీరాములు, కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, ఉరుకొండ తహసీల్దార్ యూసుఫ్ అలీ, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి

# ప్రత్యేక చర్యలు

ఆమె అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. బ్యాంకులు, రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లలో వృద్ధులు ఎక్కువసేపు క్యూల్లో నిలబడాల్సి వస్తోందని, ప్రత్యేక క్యూలైన్లు, ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. రహదారులపై ఫుట్‌పాత్ ఆక్రమణల కారణంగా వృద్ధులు ప్రమాదాలకు గురవుతున్నారని, వాటిని తొలగించి సురక్షితంగా నడిచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాంగ్‌సైడ్ డ్రైవింగ్‌ను అరికట్టాలని, ట్రాఫిక్ నియంత్రణను కట్టుదిట్టం చేయాలని కూడా కోరారు. సమావేశం ప్రారంభంలో జిల్లా సంక్షేమ అధికారి జరీనా బేగం జిల్లాలో వృద్ధుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను వివరించారు. వృద్ధుల కోసం 2026 జనవరి 12న "ప్రణామ్ సెంటర్" ప్రారంభించినట్లు తెలిపారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు నివేదికను కూడా కలెక్టర్‌కు సమర్పించారు. నలంద కాలనీలో రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని, పద్మావతి కాలనీ రోడ్డుపై ప్రమాదాలకు కారణమవుతున్న ఎత్తైన స్పీడ్ బ్రేకర్లను తొలగించాలని సభ్యులు కోరారు. ప్రణామ్ సెంటర్లలో స్థలాభావం ఉన్నందున విశాలమైన భవనాల్లో మెరుగైన సౌకర్యాలతో కేంద్రాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రతి నెల కనీసం ఒకసారి ఆరోగ్య శిబిరాలు నిర్వహించి, వృద్ధులకు ఉచిత వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సభ్యులు కోరగా, దీనిపై స్పందించిన కలెక్టర్ ప్రతి నెల మొదటి తేదీన వృద్ధుల కోసం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తామని తెలిపారు.60 సంవత్సరాలు పైబడిన మహిళల కోసం స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయాలని సభ్యులు కోరగా, ఈ కార్యక్రమం ఇప్పటికే అమలులో ఉందని కలెక్టర్ తెలిపారు. వృద్ధ మహిళల్లో మరింత అవగాహన కల్పించాలని డీఆర్‌డీఏ అధికారులను ఆదేశించారు. వృద్ధుల సంక్షేమానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, వారి సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, డీఆర్‌డీఓ నరసింహులు, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, వైద్య శాఖ అధికారులు, సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు బాలయ్య, నాగేంద్ర స్వామి, జగపతిరావు, పాండురంగం, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా
## జడ్చర్ల పత్తి మార్కెట్ యార్డ్ లో మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**మహబూబ్ నగర్, మే 14 :**

జిల్లాలో రైతులకు ఇబ్బంది లేకుండా మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్జడ్చర్ల మండలంలోని పత్తి మార్కెట్ యార్డు ను తనిఖీ చేసి మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. మార్కెట్ యార్డ్ లో కలియ తిరిగి మొక్క జొన్న కొనుగోలు లోడింగ్,ఆన్ లోడింగ్,స్టోరేజి ని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా పి . ఏ.సి.ఎస్,మార్క్ ఫెడ్,సహకార శాఖ అధికారుల తో,రైతులతో కలెక్టర్ మాట్లాడారు.ఇప్పటివరకు ఎన్ని బస్తాలు కొనుగోలు చేసారు, ఇంకా ఎన్ని బస్తాలు కొనుగోలు చేయాల్సి ఉంది అని అడిగి తెలుసుకున్నారు. సుమారు 40 వేల బస్తాలు కొనుగోలు చేసి మార్కెట్ యార్డ్ లో తాత్కాలికంగా స్టోరేజీ చేసినట్లు తెలిపారు.సుమారు 30 వేల బస్తాలు కొనుగోలు చేయాల్సి ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు.వీటికి సీరియల్ నంబర్ ప్రకారం టోకెన్ లు జారీ చేసినట్లు, రెండు రోజుల్లో కొనుగోలు పూర్తి చేస్తామని కలెక్టర్ కు వివరించారు.లోడింగ్ ,ఆన్ లోడింగ్ త్వరగా పూర్తి చేయుటకు హమాలీలను అదనంగా నియమించినట్లు కలెక్టర్ కు వివరించారు ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేసి మహబూబ్ నగర్ పట్టణంలో మార్క్ ఫెడ్ అధికారులు గుర్తించిన గోదాములకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. పి. ఏ.సి.ఎస్ అధ్యక్షులు కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి,లోడింగ్,ఆన్ లోడింగ్ త్వరగా గావించి గోదాము లకు రవాణా చేసేలా బాధ్యత వహించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, రైతులకు చెల్లింపులు త్వరితగతిన జరగేలా చూడాలని సూచించారు. గన్నీ బ్యాగులు కొరత లేకుండా సరఫరా చేయాలని ఆదేశించారు.రైతుల ధాన్యాన్ని అకాల వర్షాల నుండి రక్షించేందుకు టార్పాలిన్ అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా, గన్నీ బ్యాగులు సరిపడ అందుబాటులో ఉండేలా చూడాలని, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మార్కెట్ యార్డులో ఎక్కువకాలం నిల్వ ఉంచవద్దని స్పష్టం చేశారు. రవాణా కోసం తగిన సంఖ్యలో లారీలు, ట్రక్కులు ఏర్పాటు చేయాలని కూడా అధికారులను ఆదేశించారు.ఉదయం రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ పత్తి మార్కెట్ యార్డ్ ను సందర్శించి మొక్క జొన్న కొనుగోలు ప్రక్రియను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి కృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, మార్ఫ్ ఫెడ్ డి.యం. తహమీన, మార్కెట్ కార్యదర్శి సిరాజుద్దీన్, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ వేణుగోపాల్, జడ్చర్ల తహసీల్దార్ నర్సింగ్‌రావు తదితర అధికారులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌తోనే సొంతింటి కల సాకారం

### -ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

భూత్పూర్ మే14 - పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నెరవేరుతుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని పలు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులను ఎమ్మెల్యే ఆప్యాయంగా అభినందించి, పట్టు వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడం జరుగుతోందని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్లతో పేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నిండుతాయని, ప్రతి అర్హుడికి ఇల్లు మంజూరు చేసే వరకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలకోటి , మాజీ ఎంపీపీ శేఖర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కేసీ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు లిక్కి నవీన్ గౌడ్, సర్పంచులు సంజీవ రెడ్డి, ఆనంద్ రెడ్డి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

